నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 227 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 14 ఆగస్టు 2025


## సుప్రీంకోర్టు సంచలన

# తీర్పు

**గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు**

**కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు**

**గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్**

**తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా**



**న్యూఢిల్లీ,ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను మిగతా2లో...

## అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

**- భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి దామోదర ఆదేశం**




**హైదరాబాద్,ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, మిగతా2లో...

## భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి..

**- అమెరికా వెళ్లనున్న ప్రధాని మోడీ!**



**న్యూఢిల్లీ:13 (పీసీడబ్ల్యూ న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై సుంకాల మీద సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుఎస్ లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేయాలంటూ.. మిగతా2లో...



## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

**- 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**

**నాగార్జునసాగర్,ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎలో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ మిగతా2లో...

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

**● మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు ● అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ● సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి**




**హైదరాబాద్,13 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది మిగతా2లో...




## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

**ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా**

**డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ సవాల్**

**హైదరాబాద్,ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మిగతా2లో...

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

**అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి**

**కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం**




**ఎక్కువ ధృవీకరణ**

**పత్రాలకు అనుమతి మంచిదే**

**విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య**



## బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ


**న్యూఢిల్లీ: ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా

మిగతా2లో...

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

**రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు**

**వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న**



**హైదరాబాద్,ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు మిగతా2లో...

## భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి..

(మొదటి పేజీ తరువాయి)

భారత్ పై ట్రంప్ రెండు సార్లు 25 శాతం చొప్పును అధనపు సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. మేం చెప్పినట్లు వినకపోతే.. ముందు ముందు ఇంకా పెంచుతామని ట్రంప్ హెచ్చరించాడు. ఈ క్రమంలో ప్రధాని మోడీ వచ్చే నెల సెప్టెంబర్ లో న్యూయార్క్‌కు వెళ్లే అవకాశం ఉందని అధికారిక వర్గాలు తెలిపాయి. అక్కడ 80వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం సెప్టెంబర్ 9న ప్రారంభమవుతుంది. ఉన్నత స్థాయి జనరల్ డిబేట్ సెప్టెంబర్ 23-29 వరకు కొనసాగుతుంది.ఈ సమావేశాలకు ప్రధాని మోడీ, ట్రంప్ తోపాటు పలువురు ప్రపంచ నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, ట్రంప్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో భారత్-అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యలపై పరిష్కారం కోసం ట్రంప్ తో మోడీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే, పలు దేశాల అధిపతులతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.

## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో సాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీష్రియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్‌ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

## బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

## సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం



### - తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ: 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష



### అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి
### కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం

**హైదరాబాద్,ఆగస్టు 13(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.


## నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

**హైదరాబాద్,ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.



# కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో 85% ఫీజు రాయితీతో ఆన్లైన్ శిక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** భారతదేశపు స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని 100 కు పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో 85% ఫీజు రాయితీ తో ఆన్ లైన్ ద్వారా శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. ఈ ప్రోగ్రామ్ ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న మరియు పూర్తి చేసిన విద్యార్థులకు సరికొత్త కంప్యూటర్ సాఫ్ట్వేర్ టెక్నాలజీలలో వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మెరుగైన ఉద్యోగాల కోసం దేశ విదేశాలలో కంప్యూటర్ సాఫ్ట్వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 100 కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏ కోర్సు అయినా ఎంపిక చేసుకోవచ్చు. డిప్లొమా ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, పీజీ డిప్లొమా ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, మాస్టర్ ప్రోగ్రాం ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ తో పాటు 100 కి పైగా లేటెస్ట్ సాఫ్ట్వేర్ సర్టిఫికేషన్ కోర్సులు వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పైథాన్, మెషిన్ లెర్నింగ్,



డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, మరియు బిజినెస్ అనలిటిక్స్ , దేవోప్స్ ఇంజనీరింగ్ , ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్చెయిన్, డీప్ లెర్నింగ్,సెలీనియం, సేల్స్ఫోర్స్, జావా, ఒరాకిల్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇంజినీరింగ్, ఆర్ ప్రోగ్రామింగ్, డీప్ లెర్నింగ్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్, పవర్-బిఐ , గేమ్ డెవలపింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, బిజినెస్ ఇంటెలిజెన్స్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్ చైన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్ఫోర్స్, జావా ప్రోగ్రామింగ్, ఒరాకిల్, మినిటాబ్, లైనక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , ఎజైల్, నెట్వర్క్ మరియు సెక్యూరిటీ , సెలీనియం, సాస్ ప్రోగ్రామింగ్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, వెబ్ డిజైన్, సోషల్ మీడియా మార్కింగ్, డిజిటల్ మార్కెటింగ్ లాంటి 100 కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్వేర్ కోర్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్లైన్లో శిక్షణ అందించబడుతుందన్నారు. తర్వాత పరీక్షలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికేట్ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలలు వరకు ఉంటుంది, వివిధ సాఫ్ట్వేర్ సబ్జెక్ట్లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేందుకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ ప్రోగ్రామ్ యొక్క ప్రత్యేకత ఏంటంటే వెనకబడిన వర్గాల వారికి ఫీజులో రాయితీ లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులు, వికలాంగులు, మహిళా అభ్యర్థులు మరియు మాజీ సైనికులు మరియు వారి పిల్లలు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 85% ఫీజు తగ్గింపునకు అర్హులు. ఇంటర్ ,డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు %www.nationalskillacademy.in వెబ్ సైట్ లో ఆన్లైన్లో అప్లయ్ చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 9505800050, 9505800047 ఫోన్ నంబర్లపై సంప్రదించాలని కోరారు.

# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**






**హన్మకొండ ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నల్లబెల్లి పోలీస్ అధికారులకు సూచించారు వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కల ను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖ పరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాద పూర్వకంగా ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయి రమణ, నల్లబెల్లి, ఖానాపూర్ ఎస్.ఐలు గోవర్ధన్, రఘుపతి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబల కుండా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

**● క్షేత్రస్థాయిలో క్యాంపులను నిర్వహించాలి ● వైద్యులు అందుబాటులో ఉండాలి**






**హన్మకొండ ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్ బుధవారం పరకాల ఏరియా ఆసుపత్రిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిద్దాపూర్, వంగ పహాడ్ గ్రామాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏరియా ఆసుపత్రిలో, జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను గురించి, పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి లోని ఫీవర్ వార్డు ఎన్సిడీ క్లినిక్, ఫార్మసి విభాగం తనిఖీ చేశారు. అనంతరం సిద్దాపూర్ పిహెచ్సి మరియు పిఎచ్సీ పరిధి లోని వంగపహాడ్ గ్రామాన్ని సందర్శించి డెంగ్యూ కేసు నమోదైన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని డ్రైడే పాటించాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయముగా ఉండాలన్నారు. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన పరిసరాల పరి శుభ్రత పైన అవగాహన కల్పించి డెంగీ, మలేరియా బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు అందు బాటులో ఉండాలని మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని స్కూల్లలో సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు పట్టణ ప్రాంతాలలో నీరు నిల్వ ప్రాంతాలలో, కాళీ ప్లాట్లలో నీరు నిలువ ఉండకుండా చూడాల న్నారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్పెషల్ ఆఫీసర్స్ తో పర్యవేక్షణ చేపిస్తున్నారని, మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటి కప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరం తరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, ఆకస్మిక సందర్శనలు చేయ డం జరుగుతుం దన్నారు. జిల్లా వైద్యాధికారి డా.ఏ. అప్పయ్య, డిప్యూ టీ డైరెక్టర్ నాగా ర్జున, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, అడిషనల్ డిఎంహె చ్వో, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి మదన్మోహన్రావు డాక్టర్ శ్రీపాల్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్యాల పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ



**చిట్యాల, ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి సమక్షంలో ఏఎస్ఐ మధుసూదన్. సారధ్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు అందరి చేత మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మధుసూదన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మానవ మనుగడకు పెనుముప్పు అని మాట్లాడడం జరిగింది. మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి చెందిన దేశంఅని, మాదకద్రవ్యాలను అందరం కలిసికట్టుగా నిర్మూలించుదామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి, రామ్ నారాయణ, శ్రీనివాస్, ఉస్మాన్ అలీ, శంకర్, బుర్ర సదయ్య, సరళ దేవి, నీలిమారెడ్డి, విజయలక్ష్మి, మౌనిక, స్వామి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి పూర్వ విద్యార్థి గుర్రపుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బానోత్ వెన్నెల సైకిల్ యాత్ర అభినందనీయం : బాదం ప్రవీణ్






**ములుగు,ఆగస్టు 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళా సాధికారతే లక్ష్యంగా కామారెడ్డికి చెందిన బానోత్ వెన్నెల చేపట్టిన సైకిల్ యాత్ర ప్రశంసనీయమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. కామారెడ్డి నుండి ప్రారంభమైన ఈ సైకిల్ యాత్ర, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో మహిళా సాధికారతపై అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యంగా కొనసాగుతోంది. బుధవారం ఈ యాత్ర ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ వెన్నెలకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డిగ్రీ చదువుతున్న ఒక యువతి మహిళా సాధికారత కోసం సైకిల్ యాత్ర చేపట్టడం గర్వించదగ్గ విషయం అని, ఇది మహిళలకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. వెన్నెల ప్రయాణ ఖర్చుల నిమిత్తం బాదం ప్రవీణ్ రూ. 1,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి, ఆకుతోట అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రంన్ని పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

**● ఎంఆర్పిఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు కొలకనూరి నిరంజన్ మాదిగ**





**నర్సంపేట, ఆగస్టు 12, (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణ కేంద్రంలోని 24 వ వార్డు రామ్ నగర్ కాలనీలో అంగన్ వాడి కేంద్రంలో సీలింగులు పెచ్చులు ఊడిపోయి కింద పడుతున్నవి చుట్టూ గోడలు పగలు వచ్చి వర్షపు నీరు పగలుల నుంచి బడిలోకి వస్తున్నవి మరుగుదొడ్లు కూలిపోయి అంగన్వాడికి వచ్చే పిల్లలు మరుగుదొడ్లకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంగన్వాడి కేంద్రం అభివృద్ధి కొరకై తక్షణమే సంబంధిత అధికారులు బిల్లు పాస్ చేసి వెంటనే అంగన్వాడి కేంద్రాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని స్థానికులు కోరారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

**● ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**




**హన్మకొండ ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** సైలెన్సర్లు మార్పు చేసి వాహనం నడిపితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించా రు వరంగల్ ట్రై సిటీ లోని వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో రాకెట్ నమూనాతో వరంగల్ పోలీస్ కమిషన రేట్ కార్యాలయం ట్రాఫిక్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన పైలాన్ బుధవారం ట్రాఫిక్ ఏసీపీ ఆవిష్కరించారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ను నేరమని యువతకు గుర్తు చేసేందుకు గాను స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లతో రాకెట్ పైలాన్ ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ ట్రై సిటీ పరిధిలో 2024 సంవత్సరం లో మొత్తం 1246 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో హన్మకొండ లో 557, వరంగల్ 335, కాజీపేట లో 354 సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకోగా, 2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులు 592 సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో హన్మకొండ 242, వరంగల్ 85, కాజిపేట లో 265 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ పేర్కొన్నారు. ఇపైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి పాల్గొన్నారు.

# పేదల కల కాంగ్రెస్‌తోనే సాధ్యం...



**తిమ్మాపూర్,ఆగస్టు13(పీసీడబ్ల్యూ న్యూస్):** పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని బుధారపు శ్రీనివాస్, కొత్త రాజి రెడ్డి కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈరోజు తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోఇందిరమ్మ ఇంటి లబ్ది దారుడు కొంగాల సతీష్ నిర్మాణ పనులు ప్రారంభించి మొదటి విడుత 100000(లక్ష)లబ్ది పొందిన ఇందిరమ్మ గృహ నిర్మాణాలను పర్యవేక్షించి, లబ్ధిదారులతో ఏమైనా సమస్యలు ఉంటే మానకొండూర్ ఎమ్మెల్యే డా, కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకొని వెళ్లి అధికారులతో చర్చించి సమస్య తీర్చడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బుధారపు శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ తాజోద్దీన్, కొత్త రాజిరెడ్డి, వంగాల నర్సింహా రెడ్డి వరాల అనిల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సిరిగినేని కొండాల్ రావు, పొన్నాల చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాంలో భాగంగా మహనీయుల విగ్రహాల శుద్ధి,తిరంగా ర్యాలీ...

- కొత్తపల్లిలో ప్రతి ఇంటి పై జెండా ఎగరవేయాలి...





**కరీంనగర్ రూరల్,ఆగస్టు13(పీసీడబ్ల్యూ న్యూస్):** హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున కొత్తపల్లి జోన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ ఆధ్వర్యంలో జాతీయ నాయకులు స్వామి వివేకానంద, అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. తదనంతరం కొత్తపల్లి పట్టణంలోని పురవీధుల గుండా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తునూరి హరీష్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తో భారతదేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. మన త్రివిధ దళాల శక్తి ప్రపంచా దేశాలకు తెలిసిందని, భారతదేశ కీర్తిని చాటి చెప్పేలా దేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆ దిశలో దేశ దేశ ఐక్యతను చాటి చెప్పేలా ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు కంచ శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల చంద్ర శేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల హరి ప్రసాద్, స్వర్గం నరసయ్య, మేకల నరేష్, నరాల రాజకుమార్, వేముల శివ కుమార్ బిజెపి కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే గ్రాండ్ మాస్టర్‌కు ఘన సన్మానం




**హన్మకొండ ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** స్వర్ష్ కాయ్ షోటో కాన్ కరాటే అకాడమీ ఇండియాగ్రాండ్ మాస్టర్ నాయిని సదానందం బ్లాక్ బెల్ట్ 8 డాన్ 57 వ జన్మదిన వేడుకలు కాజీపేటలోని మజ్దూర్ యూనియన్ యూనిట్ హౌస్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా మాస్టర్ నాయిని సదానందం కి జ్ఞాపికను అందజేసిన సీనియర్ కరాటే మాస్టర్స్ ఆర్. దుర్గాప్రసాద్, ఎండి. ఇబ్రహీం, డోజో ఇంచార్జ్, దీపక్ సాయి, బి. సందీప్ గౌడ్, బి. తిరుపతి పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పదేండ్ల పాలనలో బీసీలకు ఏం చేసిందో మాజీ మంత్రి గంగుల చెప్పాలి...


- పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్.




**కరీంనగర్,ఆగస్టు13(పీసీడబ్ల్యూ న్యూస్):** గత పదివేల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీల కోసం ఏం చేసిందో చెప్పాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీసీలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం న్యాయం చేయకపోగా మొన్నటికి మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి కామారెడ్డి డిక్లరేషన్ బీసీ రిజర్వేషన్ల కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో బీసీ రిజర్వేషన్ల 42 శాతం అమలు కోసం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి రాష్ట్ర గవర్నర్కు ఆర్డినెట్స్ పంపిస్తే కేంద్రం యొక్క అనుమతి కోసం కేంద్రం మెడల్ వంచడం కోసం మొన్న ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ ధర్నాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ముఖ్య మంత్రి తో సహా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అందరూ హాజరై బీసీ రిజర్వేషన్ల కోసం కదం తొక్కుతే కనీసం బీసీ రిజర్వేషన్ల కోసం మద్దతు ప్రకటించని బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తానని కరీంనగర్ గడ్డపై ఒక సభను ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలు చేసింది.విచిత్రం ఏమిటంటే టిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి పెద్దలు కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు వినోద్ రావు మాత్రమే రహస్యంగా బి సి రిజర్వేషన్ల కోసం చర్చ చేయడం కనీసం దానికోసం అంతకు ముందు వాళ్ళ ప్రభుత్వంలో పని చేసిన ఒక్క బీసీ నాయకునికి కూడా ఆహ్వానం లేకపోవడం టిఆర్ఎస్ పార్టీకి బీసీల మీద ఉన్న ప్రేమకు నిదర్శనం. అదీ పోను రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతుంటే మాజీ బీసీ మంత్రిగా గంగుల కమలాకర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షున్ని గాని కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ని కానీ బీసీ రిజర్వేషన్ల మీద ఎందుకు ప్రశ్నించడం లేదు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ రెండు ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లపై ఎందుకు స్పందించలేదు కాబట్టి తెలంగాణ ప్రజలంతా గమనిస్తూ ఉన్నారు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే బహుజన పక్షపాతి అని తెలుస్తుంది కేవలం టిఆర్ఎస్ బిజెపి వారి ఉనికి కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నాయి. ఈ సమావేశంలో పిసిసి మైనారిటీ సెల్ కన్వీనర్ బొబ్బిలి విక్టర్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధికార ప్రతినిధి వరహాల చారి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్, పొన్నం మధు, నూనె గోపాల్ రెడ్డి, నాయకులు కుంభాల రాజ్ కుమార్, అందె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**శంకరపట్నం,ఆగస్టు13(పీసీడబ్ల్యూ న్యూస్):** శంకరపట్నం మండలం గొల్లపల్లి లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటయిన గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే 20 లక్షల వ్యయంతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో నూతన గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. కృష్ణప్రసాద్, పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరం రాజిరెడ్డి,మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సిహెచ్ పద్మ, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, బండారి తిరుపతి, ఎగ్గని రమేశ్, ఖాజామొహినుద్దీన్, బి.శ్రీనివాస్ రెడ్డి, గొట్టె మధు, కనకం రవీందర్ తదితరులు పాల్గొన్నారు. **109 మందికి**



**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ:** శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. ఈ మండలానికి చెందిన 52 మందికి 17వ విడుతలో 52 మందికి 13,42,500 రూపాయలు, 18వ విడుతలో 57 మందికి 15,38,000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. శంకరపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. కృష్ణప్రసాద్, పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సిహెచ్ పద్మ, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, బండారి తిరుపతి, ఎగ్గని రమేశ్, ఖాజామొహినుద్దీన్, బి.శ్రీనివాస్ రెడ్డి, గొట్టె మధు, కనకం రవీందర్ తదితరులు పాల్గొన్నారు. **'గోపు'కుమార్తె పెళ్లికి ఎమ్మెల్యే దంపతుల హాజరు:** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి కుమార్తె వివాహానికి మానకొండూర్ ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యరాయణ, సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ తో కలిసి హాజరై నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# సుభాష్ చంద్ర బోస్ అంబేద్కర్ విగ్రహాల శుద్ధి చేపట్టిన బిజెపి నేతలు...



**కరీంనగర్,ఆగస్టు13(పీసీడబ్ల్యూ న్యూస్):** తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా నార్త్ జోన్ ఏన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని సుభాష్ నగర్ లో సుభాష్ చంద్ర బోస్ విగ్రహం, అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని, పార్టీ సూచన మేరకు ఆగస్టు 15 వరకు చేపట్టాల్సిన తిరంగా యాత్ర ప్రోగ్రాంలను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ, దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు, శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించిందన్నారు.



అందులో భాగంగా ఆగస్టు 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైన ంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏన్నం శ్రీనివాస్, పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, రవి మరియు కట్కామ్ లోకేష్, వెన్నం శ్రీనివాస్, పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, రవి పాల్గొన్నారు.

# ఎన్జిఓ ఉమ్మడి వరంగల్ జిల్లాల కమిటీ సభ్యుల సమీక్ష సమావేశం

**ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్**

**నర్సంపేట, ఆగస్టు 12, (పిసిడబ్ల్యూ న్యూస్):** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) నర్సంపేట పట్టణంలోని కార్యాలయ ఆవరణలో జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 16న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) హన్మకొండ జిల్లా చైర్మన్ పద్మ మహిపాల్ అధ్యక్షతన హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ (కేయూ) క్రాస్ రోడ్డు వద్ద ఎల్ఐసి భవనం వెనక ఉన్న ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా నేషనల్ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు బాబు యాదవ్, తెలంగాణ స్టేట్ చైర్మన్ నక్క గంగారాం, తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సందీప్ రావు, స్టేట్ జనరల్ సెక్రటరీ నాగరాజ్ చౌహాన్, ముఖ్య సలహాదారులు దుర్గణాల రాజేశ్వరరావు, స్టేట్ కన్వీనర్ విశ్వనాధుల రమేష్, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ సౌమ్యశ్రీ, నార్త్ జోన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రావు లు హాజరవుతున్నారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల చైర్మన్ లతో పాటు కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భేతి భాస్కర్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మద్దెల శ్యామ్ కుమార్, గుండు బాబ్జీ, కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యుత్ అందించేందుకు

# నూతన సబ్ స్టేషన్లు

**• పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి • 10 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్చెరు డివిజన్ పరిధిలోని పోచారం, సింఫని కాలనీలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం లో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సబ్‌స్టేషన్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు పల్లెలు పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వంతో చర్చించి నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయించుకోవడం జరుగుతోందని తెలిపారు. నిరంతరాయ విద్యుత్ తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్లతోపాటు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

## అమీన్ పూర్ మండలం ఐలపూర్‌లో దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసిన మెదక్ ఎమ్‌పి

**• మెదక్ ఎంపీ రఘునందన్ రావు BRK భవన్‌లో వినతి పత్రం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు శాసనసభ నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ అనే ఒక చిన్న గ్రామంలో 700 పైగా వోట్లు ఎట్లా పెరిగాయి.మొదటి సారి పొరపాటు జరిగిందని 10 జనవరి ,2024 లో స్థానిక సర్పంచ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కి ఫిర్యాదు చేసాం.పార్లమెంట్ ఎన్నికలకు ఇచ్చిన ఫైనల్ ఓటర్ లిస్టు కంటే ఒక నెల ముందు జిల్లా ఎన్నికల అధికారులకు ఇచ్చినం. ఆ తరువాత 19 జనవరి 2024న జిల్లా కలెక్టర్ కీ అదే సర్పంచ్ చేత ఫిర్యాదు ఇప్పించాం. 28 ఫిబ్రవరి 2024 న ఫైనల్ ఓటర్ లిస్టు వచ్చాక తహశీల్దార్ కి ఫిర్యాదు చేసినం. అప్పటి సీఈఓ వికాస్ రాజ్ కు 15 ఏప్రిల్ 2024 న ఫిర్యాదు చేసినం. అయినా ఎలాంటి మార్పు లేదు.ఒక చిన్న పల్లెటూరు లో 950 ఉండాల్సిన ఓట్లు 1650 ఓట్లు అయినాయి దాదాపుగా 700 ఓట్లు ఎట్లా పెరిగాయి.ఐలపూర్ లో ఉన్న ఇండ్ల నంబర్ల వివరాలను 1-1 నుంచి 3-8 వరకు ఇండ్లు ఉంటే, స్మశానవాటికకు,బోరింగ్ కు, ట్యాంక్ కు కూడా ఇంటి నెంబర్లు ఇచ్చి ఇష్టమున్నట్టు ఓటర్లను కలిపారు. 950 ఓట్లు ఉండాల్సిన ఐలపూర్ లో ఇప్పుడు చూస్తే ఏకంగా 2500 ఓట్లు కనపడుతున్నాయి. ఇంతకు ముందు 126, 126/a ఉండే పోలింగ్ స్టేషన్లు ఉంటే,యిప్పుడు 138, 137, 136, 135 అని నాలుగు పోలింగ్ స్టేషన్స్ పెంచారు.రాహుల్ గాంధీ మీరు పాలించే తెలంగాణ రాష్ట్రం లోనే ఒక పల్లెటూరు లోనే 950 ఓట్లు కాస్త 2500 ఓట్లకు పెరిగాయి.అందుకే కేంద్రం SIR బీహార్ లో మొదలెట్టింది.బెంగళూరు లో రెండు దొంగ ఓట్లను చూపి ఏదో చెప్తున్నాడు వేల ఓట్లు ఇక్కడ పెరిగాయి వాటిని తొలగించవద్దు? ఇతర రాష్ట్రాలు రోహింగ్యాల వచ్చి దొంగ ఓట్లు నమోదు చేస్తే తొలగించవద్దు ? దొంగ ఓట్ల తో గెలవాల్సిన అవసరం మా పార్టీకి లేదు.దొంగ ఓట్లకు మీ మద్దతు ఉన్నదా? దొంగ ఓట్లు తీసేస్తే మీకు భయం దేనికి? అని ఎమ్ పి రఘునందన్ రావు ప్రశ్నించారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**• పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**• 7 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల శోభ, గుమ్మడిదల గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కంచర్ల శోభ వైద్య చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు, మహేష్ యాదవ్ చికిత్స నిమిత్తం రెండు లక్షల 50వేల రూపాయలు ఎల్ఓసిలు మంజూరయ్యాయి. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎల్ఓసిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు.



## అనారోగ్యంతో ఉన్న కార్యకర్తలకు సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మాణిక్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సి ఎమ్ ఆర్ ఎఫ్ ఎల్వోసీని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు.ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి గ్రామానికి చెందిన చాకలి అంజమ్మకి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2 లక్ష రూపాయల ఎల్వోసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావ్ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి. ఈ సంధర్భంగా లబ్దిదారుని కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకి,మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డికి, ధన్యవాదాలు తెలిపారు. 1,50,000 రూపాయల ఎల్వోసీని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు.ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోహీర్ మండలానికి చెందిన రాజ్ శేఖర్ కి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్ష యాభై వేల రూపాయల ఎల్వోసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావ్,మాజి సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా లబ్దిదారుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి,మాజి సర్పంచ్ రవికిరణ్ కి,ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల ప్రాణాలు పోతుంటే

# డాక్టర్లకు పట్టదా...?

**• సమయపాలన పాటించని డాక్టర్లపై చర్య తీసుకోవాలి.**

**• వార్డులో సూపర్డెంట్ పర్యవేక్షణ కరువు, పట్టించుకోని జిల్లా అధికారులు.**

**• సూపర్డెంట్ పై చర్య తీసుకోవాలి.**

**• సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి డిమాండ్.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్ 12 గంటలు దాటిన డ్యూటీకి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమయపాలన పాటించని డాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో పర్యటించి రోగుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ లో సూపర్డెంట్ సమయపాలనకు రాకుండా తన ఇష్టానుసారంగా వస్తున్నాడు. ఒంటిగంటకు వస్తాడు 30 ని, తర్వాత లంచ్ కి వెళ్తాడు 2 గంటలకి ఇంటికి వెళ్ళిపోతాడు. ఉదయం 10 గంటలకు వచ్చి వార్డుల్లో ఏం జరుగుతుందో చూసుకోవాలి కానీ సూపర్డెంట్ చూడకపోవడం వలన ఇతర డాక్టర్లు కూడా సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో అనేక రాష్ట్రాల నుంచి ఇక్కడ రోగులు వస్తుంటారు కానీ డాక్టర్లే సరిగ్గా ట్రీట్మెంట్ ఇవ్వడం లేదని రోగులు అంటున్న ఒక్కరోజు కూడా సూపర్డెంట్ వార్డులకు వెళ్లలేదని అన్నారు. కొన్ని ఆపరేషన్లు డాక్టర్లు చేయడం ద్వారా కొన్ని ఫెయిల్ అవుతున్నాయి మళ్లీ వస్తే మీరు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళండి అని రోగులకు డాక్టర్లు చెప్తున్నారు. ఇలాంటి డాక్టర్ల పైన చర్య తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఎప్పుడైనా సూపర్డెంట్ ఆఫీసుకు వెళ్తే ఆఫీసులో ఉండడు ఇలాంటి సూపర్డెంట్ ఉన్న ఒకటే లేకున్నా ఒకటే అని అన్నారు.వెంటనే సూపర్డెంట్ డాక్టర్ల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. టెస్టులు కూడా టైం కు ఇవ్వకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే సూపర్డెంట్, డాక్టర్లపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి, శ్రీనివాస్ నాయకులు అలీ భాయ్ శివ సురేష్ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

**• పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు కేటాయించండి • బిహెచ్ఇఎల్ ఈడీని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిహెచ్ఇఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బుధవారం బిహెచ్ఎల్ పరిశ్రమ అడ్మిన్ కార్యాలయంలో పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు. ప్రధానంగా పరిశ్రమలో చేపడుతున్న ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పిస్తే నిరుద్యోగ సమస్యతోపాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఈడి భరణి రాజా ఇటీవల 515 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని. అర్హత కలిగిన నిరుద్యోగులు అందరూ సెప్టెంబర్ 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని భవన నిర్మాణం కోసం సి ఎస్ ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. దీంతోపాటు ఇక్రిస్రాట్ ఫెన్సింగ్ ఏరియాలో గల పురాతన దేవాలయాన్ని పునర్నిర్మానం చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయితే స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్య అందుబాటులోకి వస్తుందని కోరారు.త్వరలోనే సంస్థ ఉన్నత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బిహెచ్ఈఎల్ ఏజిఎం సురన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సభ్యత్వానికి,డివిజన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కళ్ళెపెల్లి బాల రాజు



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 13(పిసి డబ్ల్యూ న్యూస్):** నగరంలోని 26 వ(30 న్యూ) డివిజన్ కు చెందిన కళ్ళెపెల్లి బాల రాజు 2018 లో ఎంఐఎం పార్టీ లో ప్రాథమిక సభ్యత్వము తీసుకున్నారు. ఎంఐఎం పార్టీ సహాయ సహకారాలతో గతములో కార్పొరేటర్ గా పోటీ చేయడమైనది. ప్రస్తుతము 26 వ(30 న్యూ) డివిజన్ అధ్యక్షునిగా వున్నారు. అయితే తన యొక్క వ్యక్తిగత కారణాల వలన ప్రాథమిక సభ్యత్వానికి మరియు 20 (30న్యూ)వ డివిజన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయుచున్నారు. ఇప్పటివరకు పార్టీ పెద్దలు తనకు అందించిన సహాయ సహకారాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని. గతములో మాదిరిగా పార్టీ పెద్దల యొక్క మద్దతు తన మీద ఎప్పటికి ఉంటుందని ఆశిస్తున్నానని, నా యొక్క రాజీనామాను ఆమోదించగలరని, ఎంఐఎం పార్టి జిల్లా అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు లేఖ ద్వారా తెలియజేశారు.

## రాష్ట్రానికి నేటి నుంచి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన

**• ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: మంత్రి దామోదర రాజనర్సింహ • ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందుల జగదీష్

**● ఏకగ్రీవంగా ఎన్నికైన జగదీష్‌ను అభినంధించిన రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు నరాల రుక్మారావు, రఫీ**



**ఖమ్మం, ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం పౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు నరాల రుక్మారావు, రఫీ లు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిగూడెం – మారెమ్మతల్లి గుడివద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ ఫౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు నరాల రుక్మారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ... అసోసియేషన్ లో సీనియర్ గా నిబద్ధత కలిగి పనిచేస్తున్న ఖమ్మం జిల్లా కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన జగదీష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మ్యారేజ్ బ్యూరోల మీడియేటర్ ల సమస్యల పరిష్కారం కోసం, అదేవిదంగా సంఘం బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని, ఎక్కడో ఉన్న అమ్మాయిని, మరెక్కడో ఉన్న అబ్బాయిని కలిపి వివాహం చేయడం అది ఎంతో పుణ్యకార్యమని అన్నారు. సమాజంలో 26ఏళ్లుగా అనుభవమున్న తనను అధ్యక్షునిగా, మహ్మద్ ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ పెద్దలు తన మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి తోడ్పడతానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బాబు, వెంకటనారాయణ, చంద్రకళ, సంధ్యారాణి, కర్నాటి నాగమణి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మీ, అనూష తదితరులు పాల్గొన్నారు.


# లియకత్ అలీ చిత్రపటానికి పూలమాలలు వేసిన నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

**● టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**



**కురవి ఆగస్టు 13(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సిద్ధాంత నిబద్ధతతో,ఆశయం కోసం పనిచేసిన లియకత్ లాంటి వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో అమరజీవి లియకత్ అలీ 21 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, టి డబ్లు జెయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ లు అలీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం పనిచేసి, తుది శ్వాస విడిచే వరకు తను నమ్మిన పార్టీ కోసం ఎన్ని ఇబ్బందులున్నా పనిచేసిన గొప్ప నాయకుడు లియకత్ అలీ అని కొనియాడారు. పార్టీలు మారే నాయకులకు బుద్ధి చెప్పి, నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేసే కమ్యూనిస్టు లను ప్రజలు ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుడమ వెంకన్న, కన్నే వెంకన్న, దూది కట్ల సారయ్య, కొణతం మహేశ్, కలగూర నాగరాజు, బొల్లం ఉప్పలయ్య, బండారి రమేష్ కన్నె గురుమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో ఫ్రీ చాయ్ ఎక్కడో తెలుసా.?




**హైదరాబాద్,ఆగస్టు 12, (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉదయం లేవగానే చాయి తాగనిదే దినచర్య మొదలుపెట్టని వారు ఎంతో మంది ఉన్నారు. చాయ్ తాగకపోతే ప్రాణాలు పోయేంత ఆత్రుత పడేవారు ఎంతోమంది ఉన్నారు. హైదరాబాదులో పట్టణాలలో 20 రూపాయలు పెట్టనిది చాయి దొరకని ఈ రోజుల్లో హైదరాబాద్ మహానగరంలో ఉచిత చాయిని అందిస్తున్నారంటే ఆశ్చర్య పడవలసిన విషయమేగాహైదరాబాదులో మాసబ్ ట్యాంక్ మహావీర్ హాస్పిటల్ ప్రక్కన డాక్టర్ రబిందర్ నాథ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కడక్ చాయ్ కౌంటర్ ని ఏర్పాటు చేసి ప్రజలకు గరం గరం చాయిన్ ని అందిస్తున్నారని ఆంజనేయులు తెలిపారు. స్వచ్ఛమైన బర్రె పాలు బెల్లముతో చాయిని తయారు చేస్తామని ఈ చాయ్ ఎంతో మధురంగా ఉంటుందని చాయ్ ని తాగడం ద్వారా షుగర్, బీపీ లాంటి వ్యాధులు రావని కడక్ చాయ్ తాగడం వల్ల ఎంతో ఉత్సాహంగా ఉంటారని కడక్ చాయిని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పరిధిలో మరిన్ని ఉచిత చాయ్ కౌంటర్లు ఏర్పాటు చేయడానికి నిర్వాహకులు సిద్ధంగా ఉన్నారు. ఎవరైనా ముందుకు వచ్చి ఉచిత చాయ్ కౌంటర్ నిర్వహిస్తే వాళ్లకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి నిర్వాహకులు సైతం ఆసక్తి చూపుతున్నారు. మనం త్వరలో హైదరాబాద్ పరిధిలో మరిన్ని ఉచిత చాయ్ కౌంటర్లు పొందే అవకాశం లేకపోలేదు.

# మొదటి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**పేద ప్రజలందరికీ గూడు,నీడ కల్పించడమే.. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంతింటి కల నెరవేరబోతుంది**





**నర్సంపేట, ఆగస్టు 12, (పిసిడబ్ల్యూ న్యూస్):** దుగ్గొండి మండలం రేఖంపల్లిలో గ్రామంలో ఇజ్జగిరి విజయ భర్త చేరాలు అనే లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం పూర్తి చేయగా,నర్సంపేట నియోజకవర్గంలో మొట్టమొదటి ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి,లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. నియోజ కవర్గంలో 3750 ఇండ్లు మంజూరు అయ్యాయని వివిధ దశలలో ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాధక ద్రవ్యాల నిర్మూలనపైన అవగాహన

**● ఆర్టిసి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేపించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**





**నర్సంపేట, ఆగస్టు 12, (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో ఉద్యోగులకు మాధక ద్రవ్యాల నిర్మూలన గురించి తెలియజేసి అందరితో వినియోగించకుండా ప్రతిజ్ఞ చేయించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ . అనంతరం రాఖీ పండుగ సందర్భంగా ఉద్యోగులు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డ్యూటీ చేసి డిపో ఆధాయానికి కృషి చేసినందుకు మిఠాయి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరెండెంట్ రంజిత్, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి , ఆఫీస్ స్టాఫ్, గ్యారేజ్ స్టాఫ్, సూపర్ వైజర్ లు మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల త్రాగు నీటికై తపించిన మినరల్ వాటర్ భగీరథుడు ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**● హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అశోక్ రెడ్డిని కలిసి ఎమ్మెల్సీ**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పరిశ్రమల వ్యర్థాల వల్ల నీటి కలుషితం కావడం వల్ల మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు ఉచితంగా మంచినీరు అందాలని ఉద్యేశ్యంతో బీజేపీ నాయకులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ఎమ్ డి అశోక్ రెడ్డి ఐ ఎ ఎస్ ని కలిసి కోరడం జరిగింది. బొల్లారం మునిసిపాలిటీ, చుట్టుపక్కల గ్రామాలు ప్రస్తుతం పారిశ్రామిక కాలుష్యం కారణంగా తీవ్ర ఆందోళనకరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని, ఈ గ్రామాల నివాసితులు, ముఖ్యంగా మహిళలు,పిల్లలు, వృద్ధులతో సహా బొల్లారం పట్టణంలో అత్యంత దుర్భరమైన వర్గాలు సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో లేకపోవడంతో తీవ్రంగా బాధపడుతున్నారు.బొల్లారం మునిసిపల్ ప్రాంతంలో నీటి సరఫరా అధికారులు నీటి కనెక్షన్‌కు మీటర్లను బలవంతంగా అమర్చి ప్రజల నుండి బిల్లులు వసూలు చేస్తున్నారూ. అయినప్పటికీ బొల్లారం మున్సిపాలిటీ లో ప్రజలకు ఉచిత మంచినీరు అందించకుండా ప్రజలను నీటి మీటర్లు విధించి డబ్బులు వసూలు చేయడం.ఇక్కడి ప్రభుత్వ చేతగాని తనంగా మేం భావిస్తున్నాం.అలాగే బొల్లారం మున్సిపాలిటీ లో విధించిన నీటి పన్ను 17కోట్ల రూపాయలు ప్రజల నుండి వసూలు చేయకుండా చూడాలని వారికి సూచించడం జరిగింది.దానికి వారు స్పందిస్తూ బొల్లారం ప్రజలకు ఉచితంగా మంచినీరు అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే నీటి మీటర్లు కూడా వెంటనే తొలగించే ప్రక్రియ చేపడతాం అని తెలియజేయడం జరిగింది.బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా బీజేపీ వారికి అండగా ఉండి వారి పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉంది అని అన్నారు.

# కాకతీయుల పురావస్తు శాఖ ప్రభుత్వ భూములను కాపాడాలి



**● పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయాలి ● ప్రభుత్వ భూములను కబ్జా చేసే రియాల్టర్లపై చర్యలు తీసుకోవాలి**

**● ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట,ఆగస్టు 13(పి.సి.డబ్ల్యూ న్యూస్):**కాకతీయుల కాలం కోట పురావస్తు ప్రభుత్వ భూములను రక్షించి పేదల స్వాధీనంలో ఉన్న స్థలాలను రెగ్యులరైజ్ చేసి వివిధ రకాల ప్రభుత్వ భూములను కబ్జా చేసి క్రయవిక్రయాలకు పాల్పడుతున్న రియాల్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి పేదలకు రక్షణ కల్పించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి బృందం గీసుకొండ మండలం మొగిలిచర్ల శివారు పోగుల ఆగయ్య నగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను అందులో నివసిస్తున్న పేదల నివాసాలను అక్రమంగా కూల్చివేసిన ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పేదలు నిలువ నీడ కోసం వివిధ రకాల ప్రభుత్వ భూములను గుర్తించి గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకుంటే వారికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం యంత్రాంగం అట్టి ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరించడం అన్యాయం ఆందోళనకరమన్నారు. అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తుంటే ఇంటి పట్టాలు కరెంటు రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాల్సింది పోయి దుర్మార్గంగా ఇండ్లనే కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. పురావస్తు శాఖకు సంబంధించిన అలనాటి కాకతీయుల కోట భూములను సరైన విధంగా హద్దులు ఏర్పాటు చేసి రక్షించకపోవడం వల్ల కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇదేచ్ఛగా ఆక్రమించి క్రయవిక్రయాలకు పాల్పడుతున్నారని మరోవైపు దశాబ్దానికి పైగా పేదల స్వాధీనంలో ఉండి ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న దౌర్జన్యంగా అట్టి ఇండ్లను కూల్చివేసి కబ్జా చేయాలనుకోవడం దారుణం అన్నారు. అలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కేసులు పెట్టిన ఇంతవరకు నమోదు చేయకపోవడం అరెస్ట్ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తక్షణమే పేదల ఇండ్లను కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని పేదలకు వారి ఇండ్లకు రక్షణ కల్పించి ప్రభుత్వ భూముల రక్షణకు తగిన విధమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే పేదలను సమీకరించి భూ పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గణిపాక రేణుక సదానందం ఆకుల పెళ్లి చంద్రమౌళి గణిపాక అరుణ్ మిట్టపల్లి మరియా కుమారస్వామి రాజేశ్వరి శ్రీకాంత్ రవి స్వప్న వనమ్మ వినోద తదితరులు పాల్గొన్నారు.

# కల్లెపల్లి బాల్ రాజ్ ఎంఐఎంకు రాజీనామా చేయడం హాస్యాస్పదం

**నీకు సముచిత స్థానం కల్పిస్తే తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేయడం సరికాదు**

**సామాన్యుడివైన నిన్ను చేరదీసి కార్పొరేటర్ టికెట్ ఇస్తే వెన్నుపోటు పొడవటం సరికాదు**

**బాల్ రాజ్ నువ్వు ఏరాజకీయ పార్టీలోకి వెళ్లిన నీది వెనుకబెంచీనే గతి**

**నీరాజకీయ స్వార్థం కోసం నువ్వు ఒక్కడివి పార్టీ వీడితే చాలా మంది దళితులు ఎంఐఎంలోకి వస్తారు**

**ఎంఐఎం సీనియర్ నేత అన్నేమల్ల సురేశ్ కుమార్..**




**కరీంనగర్ టౌన్ ఆగస్టు 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని 30వ డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు కల్లేపల్లి బాలరాజు ఎంఐఎం పార్టీకి రాజీనామా చేయడం హాస్యాస్పదమని, అతడు ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లిన వెనుక బెంచినే గతి అవుతుందని ఎంఐఎం పార్టీ సీనియర్ నేత, 59వ డివిజన్ అధ్యక్షుడు అన్నేమల్ల సురేష్ కుమార్ విమర్శించారు. ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ కుమార్ మాట్లాడుతూ.. పాత 26వ డివిజన్ లో సామాన్య వ్యక్తిగా జీవిస్తున్న కల్లేపల్లి బాలరాజును తీసుకొచ్చి ఎంఐఎం పార్టీలో చేర్చుకొని సముచిత స్థానం కల్పించి, 2020లో మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ టికెట్ ఇచ్చి పోటీ చేయిస్తే, దళిత, ముస్లింలు కలిసి నీకు ఓట్లేస్తే బాల్ రాజు 92ఓట్ల తేడాతో ఓడిపోయాడన్నారు. 2020లో నీ ఓటమికి కారణం ఈరోజు నువ్వు ఏ పార్టీలో చేరబోతున్నావో అదే పార్టీ నాయకులని, నీ కమ్యూనిటీ వాళ్లే నిన్ను ఓడించారన్న సంగతి మర్చిపోయావా అని ప్రశ్నించారు. బాలరాజుకు ఇంతటి గుర్తింపునిచ్చింది ఎంఐఎం పార్టీ కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం నువ్వు చేరబోయే పార్టీ నాయకులు నిన్ను ఆనాడు ఎందుకు గుర్తించలేదని, గుండెమీద చెయ్యి వేసుకుని ఆలోచన చేసుకోవాలని మండిపడ్డారు. మొన్నటికి మొన్న నీకు రెండు డివిజన్లలో టికెట్లు కావాలని (బాలరాజు) ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గారిని కలిసి విన్నవిస్తే దళిత నాయకుడివి అయిన నిన్ను గౌరవించి, పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి, నీకు అనువైన రెండు డివిజన్లలో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కన్నతల్లి లాంటి ఎంఐఎం పార్టీకి, నీ రాజకీయ స్వార్థం కోసం ఎన్నికల ముందట వెన్నుపోటు పొడిచి రాజీనామా చేయడం యావత్తు దళిత జాతికి తలవంపుగా పరిగణించాల్సి వస్తుందన్నారు. పార్లమెంట్ వేదికగా భారత స్వాతంత్ర్య చరిత్రలో ఇప్పటి వరకు పార్లమెంట్ వేదికగా జై భీమ్.. జై మీమ్ అని నినదించిన గొప్ప నాయకుడు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అని చెప్పారు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ పీఠంపై రెండుసార్లు దళితులను జనరల్ స్థానంలో మేయర్ కుర్చీలో కూర్చుండబెట్టిన చరిత్ర మాజీ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ గారిదేనని చెప్పారు. నీ రాజకీయ ప్రయోజనాల కోసం నువ్వు ఎంతవరకు దిగజారతావో సభ్య సమాజానికి అర్థమైందని, నువ్వు చేరబోయే పార్టీ నాయకులకు సైతం నువ్వెప్పుడూ వెన్నుపోటు పొడిచి వెళతావు వాళ్లు కూడా అర్థం చేసుకుంటారని నీడివిజన్ ప్రజలు కూడా ఆలోచన చేస్తారని నీకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ నుంచి టికెట్ రాదని వచ్చిన నీకు ఓటమి తప్పదని, ప్రజలు నిన్ను తప్పక ఓడిస్తారని అన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రకారం... పూర్తి సమాచారం ఇవ్వండి

**• చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్**

**( ఆర్టిఐ సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు**




**చిట్యాల, ఆగస్టు 13(పీసీడబ్ల్యూ న్యూస్):** 2023జూలై నుండి 2025 జులై వరకు చిట్యాల తాసిల్దార్ బ్యాంక్ అకౌంట్ (ఎస్బిఐ) జమ ఖర్చు వివరాలు జిరాక్స్ కాపీలు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఇవ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు చెర్లపల్లి వెంకటేశ్వర్ గౌడ్ చిట్యాల తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబా ఆర్టిఐ ఫార్మాట్లో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వము నుండి మరియు ఇసుక అక్రమ రవాణా చేసిన క్రమంలో విధించిన, పెనాల్టీ పూర్తి వివరాలు కోసం సమాచార హక్కు దరఖాస్తు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రామ్ రెడ్డి సహా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈనెల 17 నుండి కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు

**హన్మకొండ,ఆగస్టు 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలకు వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేస్తున్నట్లు మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, బందోబస్తు, తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలపై మేయర్, గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ గౌస్ హైదర్, కాజీపేట దర్గా పీఠాధిపత ఖుస్రూ పాషా, వివిధ శాఖల



అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దర్గా పీఠాధిపతి, మేయర్, గ్రేటర్ కమిషనర్, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులు, విద్యుత్ దీపాల అలంకరణ, జనరేటర్, తదితర ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఉత్సవాల నేపథ్యంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని, పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహిస్తామన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దర్గా ఉత్సవాల నేపథ్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు, నిర్వహణకు కృషి చేస్తామన్నారు. కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లా డుతూ కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదక ద్రవ్యాల వినియోగం

**● హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్**







**హన్మకొండ ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదక ద్రవ్యాల వినియోగంతో5 కలుగు తుందని మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అధ్యక్షతన మాదక ద్రవ్య దుర్వినియోగం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం సమాజానికి తీవ్రమైన సమస్యగా మారిందని, అందరూ దీనిపై అప్రమత్తం గా ఉండాలని, జీవితాన్ని చెడగొట్టే అలవాట్లకు బదులుగా లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలలో నియమితంగా నిర్వహిస్తున్నామని, సమాజం నుండి మాదక ద్రవ్యాలను నిర్మూలించ డానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు సమాజానికి, వ్యక్తులకు ప్రమాద కరమని, వాటి వినియోగం లేదా విక్రయం ఎక్కడైనా గమనించిన పక్షంలో సంబంధిత అధికారులకు తక్షణమే తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, మెప్మా అధికారి రజిత రాణి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర శాఖల అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# “మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన ప్రచారం”

**కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో నిర్వన”**

**హన్మకొండ ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** మరింత ఉజ్వలంగా, మరింత ఉత్సాహంగా కిట్స్ వరంగల్ ఇతర కళాశాలలకు ప్రేరణగా ఉందని, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞలు చేశారు అని ముఖ్య అతిథి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి), హనుమకొండ పి. నర్సింహారావు ప్రకటించారుబుధవారం కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మార్గ దర్శకాల ఆధారంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్, కిట్స్ వరంగల్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సహకారంతో విద్యార్థుల కోసం “మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన ప్రచారం” ను కిట్స్ వరంగల్ క్యాంపస్ లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ వేదికలపై రెండు సెషన్‌లను నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రకటించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి, హనుమకొండ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి), పి. నర్సింహారావు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మాట్లాడండి అనే నినాదాన్ని నొక్కి చెప్పారు. యువత ఎదగడానికి, కీర్తిని లేదా విపత్తును ఎంచుకునేందు కు అభిరుచి కలిగి ఉండాలి. యువత మాదక ద్రవ్యాలు లేదా మద్యానికి బానిస కాకుండా ఉత్తమ పద్ధతులను అవలంబించాలి. కిట్స్ వరంగల్ మాదక ద్రవ్య రహిత క్యాంపస్‌ను నిర్వహిస్తోందని ముఖ్య అతిథి ప్రశంసించారు మరియు నిర్వహణ మరియు పరిపాలన ప్రయత్నాలను ప్రశంసించారు. విద్యార్థి సమాజంలో జీవితం మరియు యవ్వనం, క్రమశిక్షణ మరియు శారీరక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ మిషన్






పర్యవేక్షణ లో మాదక ద్రవ్య నిరోధక మిషన్‌లో యువత కీలక భాగస్వామి. చివరికి వారు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు సృజనాత్మకతను మరియు మంచి దృక్పథాలను చంపుతాయని అన్నారు. కంప్యూటర్ టెక్నాలజీలకు సంబంధించి నైపుణ్యాలను సులభతరం చేయడానికి అవసరమైన పద్ధతులను విద్యార్థి సమాజం అలవాటు చేసుకోవాలి. ‘నిర్మాణాత్మక దేశాన్ని నిర్మించడానికి కానీ విధ్వంసకరం కాకుండా మంచి వ్యక్తిగా మారడంపై మీ దృష్టిని కేంద్రీకరించండి’ అని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కె. యు పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ రవికుమార్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్. ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, కిట్స్‌డబ్ల్యు యాంటీ-డ్రగ్ కమిటీ, కన్వీనర్, ప్రొఫెసర్ కె. శ్రీధర్, ఇతర సభ్యులు డాక్టర్ పి. నాగార్జున రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ సిహెచ్. సతీష్ చంద్ర, అసోసియేట్ ప్రొఫెసర్ , పిఆర్ఓ, డా. డి. ప్రభాకరా చారి, 360 మంది విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి ప్రతి నిధులు రెండు వరుస సెషన్లలో కిట్స్‌డబ్ల్యు క్యాంపస్‌లోని వేదికల వద్ద హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్‌ను సన్మానించిన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు



**ఉప్పల్,ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ ను ఉప్పల్ అసెంబ్లీ బిజెపి అధికార ప్రతినిధి ఇలీటం నర్సింహ రెడ్డీ, తెలంగాణ రాష్ట్ర టూర్స్, ట్రావెల్ బస్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది పి. కృష్ణయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇలీటం నరసింహారెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ నగర్ కాలనీ, సాయి కృష్ణ నగర్ కాలనీ, సత్య నగర్ కాలనీ లో పోలీసుల గస్తీని పెంచాలని, సాయంత్రం వేళలో ఉప్పల్ భగవత్, రామ్ రెడ్డి నగర్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ కు వెళ్లే రోడ్డు మార్గంలో యువకులు రోడ్లపైనే మద్యం, గంజాయి, సేవిస్తున్నారని అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీఐ మచ్చ శివకుమార్




**హన్మకొండ ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** మాదక ద్రవ్యాల వినియోగం నిర్మూలనే లక్ష్యంగా "నశా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగాబుధవారం వాగ్దేవి డిగ్రీ కాలేజీలో యాంటీ డ్రగ్స్ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల/డ్రగ్ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని, మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్ట పరమైన సమస్యలు, వాటి వల్ల కలిగే అని అనార్థాలు దాని పర్యవసనాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యా సంస్థలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి, డ్రగ్ వినియోగం ఆనవాళ్లు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కాలేజీ మేనేజ్మెంట్ వారిని కోరారు, డ్రగ్ బానిసలైన వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి, కౌన్సిలింగ్ అందించ బడుతుందని తెలియజేశారు. విద్యార్థులందరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని ఎవరైనా ఈ డ్రగ్స్ అమ్ముతున్న కొనుక్కుంటున్న లేదా తాగుతున్నరని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మన వరంగల్ కమిషనరేట్ ని డ్రగ్స్ ఫ్రీ సిటిగా చేయడంలో విద్యార్థుల పాత్ర ఉండాలని వారితో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు మరియు బ్లూకోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# టాటా గ్రూప్స్ ఆఫ్ కంపెనీ నిర్వహించిన వ్యాసరచన పోటీ



**గంగాధర, ఆగస్ట్ 13 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో వివేకానంద విద్యాలయం గంగాధరలో టాటా గ్రూప్స్ ఆఫ్ కంపెనీ వారు సెల్ఫ్ రిలాయింట్ ఇండియా అనే అంశంపై వాస్యరచన పోటీ నిర్వహించారు ఈ పోటీలో సుమారు100 మంది విద్యార్థులు పాల్గొన్నారు .వారిలో సీనియర్ విభాగంలో జాశ్విని,మెగవర్శిణి,హర్షవర్ధన్ మరియు జూనియర్ విభాగంలో వరుధిని,సాయిదీక్షిత్,అంజువర్ధన్ విజేతలుగ నిలిచారు విజేతలకు టాటా కంపెనీ వారు గోల్డ్,సిల్వర్,బ్రాంజ్ మెడల్స్ మరియు సర్టిఫికేట్ వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ లక్షారెడ్డి గారి చేతుల మీదిగా అందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని ,విద్యార్థులు, పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి,ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నషా ముక్తా భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాలపై అవగాహన



**గంగాధర, ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధర పోలీస్ స్టేషన్నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు గంగాధర మండలంలోని మధురానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్ ఐ బీ. వంశీ కృష్ణ గారు హాజరై, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక హానికర ప్రభావాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకరమైన సమస్య అని, ప్రతి ఒక్కరూ ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని, మాదక ద్రవ్యాలను తాకరాదు, వాటి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# మత్తును చిత్తు చేసే నషా ముక్తి భారత్ అభియాన్

## • మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్



**నర్సింహులపేట ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** నషాముక్తి భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సిడిపిఓ కమలాదేవి నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ. మాదకద్రవ్యాలకు యువత బానిసలై పోతున్నారని ముఖ్యంగా ఎక్కువ శాతం విద్యార్థుల్లో ఎక్కువగా ఉంటుందని కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు దేశంలో మాదకద్రవ్య వినియోగదారుల సంఖ్య ఆరు కోట్లకు పైగా ఉందని వీళ్ళు ఎక్కువమంది 10 నుంచి 17 సంవత్సరముల వయస్సు వారే మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి దేశవ్యాప్తంగా 500 స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సాయం అందిస్తోందని ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే ఈ రుగ్మతను నివారించగలమన్న ఆలోచనతో నష ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మొదలైందని అన్నారు. మత్తు బాధితులకు సరికొత్త జీవితాన్ని అందించడానికి తెలుగు రాష్ట్రాల్లో సుమారు 100 డి అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని మరకత ద్రవ్యాలు తీసుకుంటే వ్యసన త్వరలో విచిత్ర అనుభూతులు కలుగుతుంటాయని మొదట్లో ఆనందం కలుగుతుందని రాను రాను శరీరం ఈ ప్రభావం తట్టుకోలేదని మునుపటిలా సంతోషం ఆనందం కలగవని అందువల్ల మరింత ఎక్కువ మోతాదులో తీసుకోవాలని కోరిక కలుగుతుందని కొంతకాలానికి అది కూడా చాలదని రాను రాను మోతాదు పెరిగిపోయి మెదడులోని నాడీ కణాల్లో మార్పులు వస్తాయి చివరికి మాదకద్రవ్యాలు లేకపోతే ఉండలేని దీనస్థితి వస్తుందని ఈ పరిస్థితుల్లో భారతదేశాన్ని మాటక ద్రవ్య రైతు సమాజంగా తీర్చిదిద్దాలని నశముక్తి భారత అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు మత్తుకు బానిసలైన వారిని ఇలాగో కష్టపడి ఈ కేంద్రాలకు తీసుకువస్తే మూడు నెలలపాటు చికిత్సలు వైద్య పరీక్షలు హిమోగ్లోబిన్ శాతం కాలేయం మూత్రపిండాల పనితీరు మానసిక స్థితిని పరిశీలిస్తారని క్షయ కామెర్లు సోకఎమోనని పరిశీలిస్తారు ఆ తర్వాత నాలుగు రోజులు సోషల్ వర్కర్లు సైక్రియాటిస్టులు డాక్టర్లు కౌన్సిలింగ్ ఇస్తారని ఒకసారి మత్తు అలవాటు మానిపించడంతో చేతులు వనకడం కోపతాపాలు ప్రదర్శించడం ఇంతగా ప్రవర్తించడం బాధితులు చేస్తుంటారని ఈ సమయంలో యాంటీ టాక్సికేషన్ మందులు అందిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. కిరణ్. లావణ్య. ఉపేంద్ర. ముస్తఫా. శ్రీకాంత్ ఉపేందర్. మహేష్ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షం ఎస్సీ కాలనీలో నిలిచిపోయిన వరద నీరు

- పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వాలు మారిన పట్టించుకోని ఎస్సీ కాలనీ ప్రజాప్రతినిధులు



**నర్సింహులపేట ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి భారీ వర్షం కురవడంతో , రోడ్లు మరియు కాలువలు జలమయమయ్యాయి,. ఎటు చూసినా వరద నీరు నిలిచిపోయినది, మండల కేంద్రంలో ఎస్సీ కాలనిలో ప్రతీ సంవత్సరం వర్షం తో కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు, ఎస్సీ కాలనీలో వర్షము కురిసిన నీరు ఎటు వెళ్లకుండా అక్కడే నిలిచిపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, నీరు ఉండటం వల్ల దోమలు ,క్రిమి కీటకాలు, పాములు బాగా తిరుగుతున్నాయి, ఈ నీరు నిల్వ ఉండటం వల్ల అంటురోగలు ,జ్వరాలు వస్తున్నాయి, నీటిని కాలువల ద్వారా బయటకు పంపించాలని కాలనీ వాసులు ,ప్రభుత్వ అధికారులకు ,మరియు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నారు,, ఇప్పటి కైనా ప్రభుత్వం అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి ఎస్సీ కాలనీలో నీరు ఉండకుండా చేయగలరని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం




**చిట్యాల, ఆగస్టు 13 (పీసీడబ్ల్యు న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాల (మోడల్ స్కూల్లో )డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ జస్టిక్ అండ్ ఎంపవర్మెంట్ ఆదేం సార్ ఆదేశానుసారం కార్యక్రమంలో భాగంగా పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ సమక్షంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల పిల్లల తోటి వెంకటేశ్వర్లు నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా చూస్తానని డ్రగ్స్ అమ్మకము కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినీ అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన కంబాలపల్లి ధనుంజయ్య కుమారుడి వివాహానికి హాజరైయారు.రామన్నపేట పట్టణానికి చెందిన ఆకవరపు నర్సింహ చారి కుమార్తె వివాహానికి హాజరైయారురామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన పరమేష్ సోదరి వివాహానికి హాజరైయారు.

# భారీ వర్షాల దృష్ట్యా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై రామన్నపేట డి నాగరాజు**




**రామన్నపేట ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, కాలువలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. అలాంటి సమయంలో ఎవరూ కూడా వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లరాదని సూచించారు.అలాగే, పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లు, చెట్ల కింద, వాగుల వద్ద ఉండకూడదని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే ఈ సమయంలో, రైతులు వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయకూడదని, రోడ్ల పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను తాకకూడదని హెచ్చరించారు. లేకపోతే విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.అదేవిధంగా, మోటార్ సైకిళ్లపై లేదా ఇతర వాహనాలతో ప్రయాణించే వారు వర్షంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వివిధ కేసుల్లో పట్టుకున్న నల్ల బెల్లం పటిక ధ్వంసం చేసిన పోలీస్, ఎక్సైజ్ శాఖలు

## • ఒక కోటి తొమ్మిది లక్షల బెల్లం పట్టిక ధ్వంసం









**డోర్నకల్ ఆగస్టు 13(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ మరియు తొర్రూర్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుకున్న నల్ల బెల్లం మరియు పటికని ఈరోజు పోలీసు వారు మరియు ఎక్సైజ్ శాఖ వారు సంయుక్తంగా ధ్వంసం చేయడం జరిగింది.రెండు సబ్ డివిజన్ల బెల్లం మరియు పటిక విలువ ఒక కోటి 9 లక్షలు రూపాయలు. (1,09,00,000 )మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారంపోలీస్ విభాగం మరియు ఎక్సైజ్ శాఖ సంయుక్త చర్యలో భాగంగా, రూరల్ పీఎస్, టౌన్ పీఎస్, కేసముద్రం పీఎస్, కురవి పీఎస్ మరియు డోర్నకల్ పీఎస్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 500 క్వింటాళ్ల నల్ల బెల్లం మరియు 50 క్వింటాళ్ల పటిక ను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమాండ్లపల్లి వద్ద ఉన్న మున్నేరు వాగు లో ధ్వంసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, ఎక్సైజ్ సీఐ చిరంజీవి, రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ , టౌన్ ఎస్ఐ ప్రశాంత్ , రూరల్ ఎస్ఐ రవికిరణ్ , దీపిక మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తొర్రూర్ సబ్ డివిజన్ పరిధిలో 69 కేసుల్లో 752 క్వింటాళ్ల నల్ల బెల్లం మరియు 60 క్వింటాళ్ల పటిక ను, బ్రాహ్మణ కోతపల్లి గ్రామం అకేరూ వాగు వద్ద, ఎక్సైజ్ సీఐ బూసా అశోక్ సమక్షంలో ధ్వంసం చేయబడింది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ సీఐ టి.గణేష్, తొర్రూర్ ఎస్సై జి.ఉపేందర్, నెల్లికుదురు ఎస్సై చి.రమేష్, దంతాలపల్లి ఎస్సై పి.రాజు, నర్సింహులపేట ఎస్సై సురేష్, చిన్న గూడూరు ఎస్ఐ ప్రవీణ్ పోలీస్ సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు.